# Rachakonda Commissionerate Receives New Mobile Forensic Van for Modern Crime Investigation






**Rachakonda Commissionerate, July 31(National Express):** In a move to support the implementation of new laws, the Telangana government, under the auspices of the Ministry of Home Affairs, distributed a new Mobile Forensic Van to the Rachakonda Commissionerate. Rachakonda Police Commissioner Sudheer Babu, IPS, inspected the state-of-the-art van at the Rachakonda Police Commissionerate in Neredmet. The vehicle is equipped with advanced forensic tools to enhance on-site crime scene investigation capabilities. The Commissioner examined the modern 'clues' equipment housed within the van and provided instructions to the staff. The inspection was attended by Additional DCP Shyam Sundar, Additional DCP Admin Shivakumar, CCRB ACP Ramesh, RI Subhan Goud, Clues Team Inspector Anil, Crime Scene Officer Neelima, and SI Pranay, among other officials.

# మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ వచ్చేసింది

ఈనాడు- హైదరాబాద్: నేరం జరిగిన ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా సాక్ష్యాలు సేకరించేందుకు వీలుగా రాచకొండ పోలీసులకు మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ అందుబాటులోకి వచ్చింది. డిజిటల్, నార్కోటిక్, పేలుడు పదార్థాలు, వేలు, కాలి ముద్రలు, ఇతర ఏ రకమైన ఆధారాలైనా పోలీసులు మరింత నాణ్యంగా, అత్యాధునిక పద్ధతుల్లో సేకరించేందుకు.. ఇది ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. గతేడాది అమల్లోకి వచ్చిన నూతన నేర న్యాయ చట్టాలకు అనుగుణంగా కేంద్ర హోంమంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని పోలీస్ యూనిట్లకు ఈ వ్యాన్‌లను అందిస్తోంది. గురువారం రాచకొండ పోలీసులకు అందింది. నేరేడ్‌మెట్‌లోని కార్యాలయంలో కమిషనర్ సుధీర్‌బాబు, అదనపు డీసీపీలు శ్యామ్ సుందర్, శివకుమార్, సీసీఆర్‌బీ ఏసీపీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




వ్యాన్‌ను పరిశీలిస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు

## ప్రత్యేకతలు ఏంటంటే..

- ఈ వాహనం ఒక మినీ ఫోరెన్సిక్ ల్యాబోరేటరీలా ఉంటుంది. భారీ పేలుడు, హత్య, అత్యాచారం, దాడులు, డ్రగ్స్ రవాణా ఇలా నేరం ఏదైనా ఆధారాలు సేకరించడానికి అవకాశముంటుంది.
- డిజిటల్‌గా ఉండే సాక్ష్యాలను సేకరించడానికి పరికరాలుంటాయి.
- శిక్షణ పొందిన ఫోరెన్సిక్ అధికారి, ఫొటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్, డ్రైవరు తదితరులు ఉంటారు.
- నేరం జరిగిన ప్రాంతాల్లో కొన్ని ఆధారాలు కంటికి కనిపించవు. ఇలాంటి వాటిని గుర్తించే ఆధునిక లైట్లు, ఉపకరణాలుంటాయి.
- సేకరించిన ఆధారాలను అత్యాధునిక విధానాల్లో భద్రపరిచి ప్రయోగశాలకు పంపేందుకు ఫ్రిడ్జ్, ఇతర అధునాతన వ్యవస్థ ఉంది.
- నేరం జరిగిన ప్రాంతాన్ని, సేకరించిన సాక్ష్యాలను ఎక్కడి నుంచైనా చూసేందుకు ఈ వాహనానికి ప్రత్యేక కెమెరా ఉంది.
- కొన్ని ఆధారాలను అప్పటికప్పుడు విశ్లేషించడానికి అవసరమైన రసాయనాలు, టూల్స్ వ్యాన్‌లో ఉంటాయి.

# రాచకొండలో మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్

**పరిశీలించిన సిపి సుధీర్‌బాబు**

మన తెలంగాణ/సిటీ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్‌ను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు గురువారం పరిశీలించారు. మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ నుంచి కొత్త చట్టాలకు అనుకూలంగా మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఆధునిక పరికరాలను ఏర్పాటు చేశారు. దానిని రాచకొండ కమిషనరేట్‌కు కేటాయించడంతో పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు నేరెడ్‌మెట్‌లో పరిశీలించారు. అడిషనల్ డిసిపి సుందర్, అడిషనల్ ఎడిసి అడ్మిన్ శివకుమార్, సిసిఆర్‌బి ఎసిపి రమేష్, ఆర్‌ఐ సుభాన్ గౌడ్, క్లూస్ టీం ఇన్స్‌పెక్టర్ అనిల్, క్రైం సీన్ ఆఫీసర్ నీలిమ, ఎస్సై ప్రణయ్ పాల్గొన్నారు.





మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ నుంచి కొత్త చట్టాలకు అనుకూలంగా తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన మొబైల్ ఫోరెన్సిక్ వ్యాను, అందులోని అత్యాధునిక ఫోరెన్సిక్ పరికరాలను కమిషనరేట్‌లో పరిశీలిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు



కేంద్ర హోం మంత్రిత్వ
శాఖ అందించిన
మొబైల్ ఫోరెన్సిక్
వ్యాన్‌ను పరిశీలి
స్తున్న రాచకొండ
పోలీస్ కమిషనర్
సుధీర్‌బాబు